# ప్రేమలు

ఈ వారం
శృంగార కథ

"ఐ యామ్ వెరీ సారీ. ఐ కెన్ అండర్‌స్టాండ్ యువర్ ఫీలింగ్స్... కానీ, జరిగిపోయిన దాని గురించి ఆలోచిస్తూ, మనసు పాడు చేసుకోవటం తెలివైన వాళ్ళు చేసే పనికాదు. ఫాస్ట్ ఈజ్ ఫాస్ట్. పాతని ఓ కలగా, ఓ కథగా మరిచిపోయి కొత్త జీవితం ఆనందంగా జీవించండి!"

తాగి పెట్టేసిన స్ట్రా బాటిల్ వంక తదేకంగా చూస్తూ ప్రతాప్ మాటలు వినసాగింది దివ్య. కాలినచోట వెంటనే బర్నాల్ రాస్తే ఎంత చల్లగా ఉంటుందో అంతకన్నా అనునయంగా, అభిమానంగా ఉన్నాయా మాటలు. ఓదార్పుని ఇంత చక్కని మాటల్లో వెల్లడించడం ఎవరికోగానీ చేతకాదు. అదీకాక ఆమె ఉన్న పరిస్థితుల్లో ఓదార్పు లభించడమే ఒక వరం. ఎందుకంటే ఎవరికీ చెప్పుకోలేని కష్టమాయేది!

"ఈ రోజుల్లో ప్రేమకి ఒక విలువ, పవిత్రత అంటూ ఏం లేదండీ! ప్రేమ ఒక టైమ్‌పాస్ లా మారిపోయింది. ఈ రోజుల్లో ప్రేమ ఓ ఆట. జరిగినంత కాలం, సాగినంతకాలం, అవసరం తీరినంత కాలం ఈ ఆటని ఆడటం, ఆ తర్వాత ఏమీ తెలియని నంగనాచిలా సొసైటీలో తిరగడం ... వినోద్ కూడా ఈ టైప్ అని నేనూహించలేదు. ఏమాత్రం డౌట్ వచ్చినా ముందే మిమ్మల్ని హెచ్చరించే వాడిని! ఏనీ హౌ... లీవ్ దట్ మేటర్!"

దీర్ఘంగా అన్నాడు ప్రతాప్.

దివ్య ఏం మాట్లాడలేదు. ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది. ఇలా జరుగుతుందని ఆమె కలలో కూడా ఊహించలేదు. వినోద్‌ని ఆమె పూర్తిగా నమ్మింది. మనస్ఫూర్తిగా తనంతట తాను గా ప్రేమించింది. ఓ ప్రైవేట్ కంపెనీలో దివ్య స్టెనో అయితే, వినోద్ అకౌంటెంట్. సహజంగానే పరిచయం పెరిగి, ఒకరిపట్ల ఒకరు ఆకర్షితులై, ఒకరినొకరు గాఢంగా ప్రేమించేసుకున్నారు. ఎన్నో బాసలు చేసేసుకున్నారు. 'నీవులేక నేను లేను' అనే భావంలో మునిగిపోయారు.

ఆరునెలలు పార్కులవెంట, సినిమా హాళ్ళ వెంట తిరిగారు. కానయితే ఏనాడూ ఆమె అదృష్టవశాత్తు హద్దులు దాటలేదు. వినోద్ ఎప్పుడూ ఆ ఉద్దేశ్యంతో వెకిలిగా ప్రవర్తించలేదు.

అతని డిగ్నిఫైడ్ ప్రవర్తనే ఆమెని ఆకర్షించింది. ఇంక రేపో, మాపో... పెళ్ళి చేసేసుకుందామనుకుంటూ, ఎన్నెన్నో కలలు కనేస్తుండగా... వినోద్ తల్లికి సీరియస్‌గా ఉందని టెలిగ్రామ్ వచ్చింది. హడావుడిగా సొంత ఊరు వెళ్ళాడు. అదే చివరిసారి దివ్య అతనిని కలవడం!

అతను వెళ్ళిన పది రోజులకి ఆఫీస్‌కి అతని రిజిగ్నేషన్ లెటర్, అతని వెడ్డింగ్ కార్డ్ పోస్ట్‌లో వచ్చాయి. ఆ మర్నాడే దివ్యకి క్షమార్పణలు

ఏం అందం లెండి... ఆ శరీరఛాయ, ఆ కళ్ళు, ఆ ముక్కు, ఆ పెదవులు, ఆ బుగ్గలు, ఆ కంఠం...ఆ...ఆ... పరువాలు ఆ రూపం, ఆ సొగసు, ఆ వయ్యారం... అన్నీ ఒక ఎత్తు... ఆ నడుము ఒక ఎత్తు..

చెపుతూ మరో లెటర్ వచ్చింది. చావు బ్రతుకుల మధ్యనున్న తన తల్లి మాటని కాదనలేక, తన మామయ్యగారి కూతుర్ని తప్పనిసరి పరిస్థితుల్లో వివాహం చేసుకోవల్సి వచ్చిందని, తనని మరిచిపొమ్మని, ఇంకో జన్మంటూ ఉంటే ఆ జన్మన యినా భార్యాభర్తలమవుదామని దేవుడిని ప్రార్థిస్తున్నానంటూ.. చాలా రాశాడు.

దివ్యకి అది తట్టుకోలేని దెబ్బ. నిజమైన ప్రేమ భగ్నమయితే దానిని తట్టుకోవడం కష్టం.

దివ్యది నిజమైన ప్రేమ. స్వచ్ఛమైన ప్రేమ. ప్రేమ సౌధము విచ్ఛిన్నమై ముక్కచెక్కలయి పోయిందన్న బాధ ఒక వంక అయితే, ఆఫీస్‌లో వాళ్ళ ప్రేమ నెరిగిన వాళ్ళ మాటలు మరోవంక. "ఇచ్చేసుంటుంది... వాడేసుకుని పారిపోయాడు" అంటూ నీచాతి నీచంగా మాట్లాడుకుంటూ ఆనందం పొందే గజ్జికుక్కలు ఆమెని కరవాలని చూస్తున్నాయి.

ఇంట్లో తల్లికి, తండ్రికి ప్రేమ విషయమే చెప్పలేదు. ఏదో కుదురుగా ఉద్యోగం చేసుకుంటుందనే భ్రమలోనే ఉన్నారు. దివ్యకి పెద్దగా స్నేహితురాళ్ళు లేరు. అందుకని ఆ కష్ట సమయంలో, ఆమెని ఓదార్చే వాళ్ళు ఎవరూ లేరు. ప్రతాప్ చొరవగా, ఆప్యాయంగా అనునయించాడు.

ప్రతాప్ ఆమె ఆఫీస్‌లో అసిస్టెంట్ ఎయునవ్ ఆఫీసర్.

"వెళ్దామా?" నెమ్మదిగా అంది దివ్య.

"వెల్...ఏజ్ యూ విష్!"

అంటూ లేచాడు. అనుసరించింది.

"ఏజ్ ఎ ఫ్రెండ్.. మీకు నాకు తోచినవి చెప్పాను. డోంట్ ఫీల్ అదర్‌వైజ్!" బయటకొచ్చాక చెప్పాడు.

"థాంక్యూ!"

"డ్రాప్ చేసేదా?"

"నో థాంక్స్... నేను వెళ్తాను!"

"బై!"

బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు ప్రతాప్.

దివ్య నెమ్మదిగా బస్ స్టాప్ వైపు నడవసాగింది.


ఆమెలో పూర్వమున్నంత బాధాపూర్వకమైన ఆలోచనలు ఇప్పుడు లేవు. మనస్సు ఓ విధంగా తేలికపడ్డట్టయింది. వినోద్ తనని, తన ప్రేమని మోసం చేశాడు. కానీ పరిస్థితులతో పోరాడలేక తలవొగ్గే పిరికివాడు వినోద్. అటువంటి వాడు ప్రేమకు అనర్హుడు. అటువంటి వాడిని ప్రేమిం

ఎ. శ్రీనివాసరావు

ని తను నిజంగా తప్పు చేసింది. అలాంటి వాడిని పెళ్ళి చేసుకోవడం ఇంకా ఘోరమైన తప్పిదం. అదృష్టవశాత్తు ఆ తప్పును తను చెయ్యలేదు. థాంక్ గాడ్.

అంతలో 16 నెంబర్ బస్ వచ్చింది. కొద్దిగా పరిగెత్తి బస్సు ఎక్కింది. మల్కాజగిరిలో దిగి ఇల్లు చేరింది. యాంత్రికంగా తల్లి ఇచ్చిన కాఫీతాగి, ఓ మాగజైన్ అందుకుని చదవసాగింది.

రోజులు గడుస్తున్నాయి. దివ్య నెమ్మది నెమ్మదిగా వినోద్ ని ఆలోచనల్లోంచి దూరం చేస్తోంది. మొదట్లో ఆఫీస్ లో వాళ్ళు, ప్రేమ వెరిగిన వాళ్ళు ఆమెమీద 'జోకు' లేసుకున్నా, ఆమె వాటిని కేర్ చెయ్యకపోవడంతో వాగుకోవడమూ తగ్గించారు. ప్రతాప్ ఆమెకి మంచి ఫ్రెండు అయ్యాడు. ఆమె ఏమాత్రం ఒంటరిగా ఉన్నా, వచ్చి ఆమెని ఏదో మాటల్లో పెట్టేవాడు.



అదీకాక ప్రతాప్ మంచి మాటకారి. ఎప్పుడూ నవ్వు
తూ, నవ్విస్తూ ఉంటాడు. అతనిలోని సెన్సాఫ్ హ్యూమర్ ఎవరినయినా ఆకట్టుకుంది.

"ఆండాళ్ళమ్మ భర్తగారు హాస్పటల్లో చేరారుట. తెల్సా మీకు?"

"అరెరె. ఏమిటి అనారోగ్యం?"

"ఆ, అనారోగ్యమా, పాడా, ఆయన ఆవిడకి తెలికుండా 'పతియే ప్రత్యక్ష దైవం' అనే సినిమా కెళ్ళాడు. ఆమెకి ఆ విషయం తెల్సిపోయింది. అంతే!"

దివ్య కళ్ళవెంట నీళ్ళు వచ్చేదాకా నవ్వుతూ ఉండిపోయింది.

"బంగారం ధర మన్మోహన్ గారు తగ్గిస్తే, మీరేమిటి ముత్యాలు ఫ్రీగా ఇస్తున్నారు!"

దివ్య నవ్వడం ఆపేసింది. అతనితో గంటలు నిముషాల్లా గడిచిపోతాయి

"మీరు ఎప్పుడూ నవ్వుతూ ఎలా ఉండగలుగుతారు?" ఓ రోజు అడిగింది.

"నేను గీటావారి ఎయిట్ ఓక్లాక్ షేవింగ్ క్రీమ్ నే వాడుతాను."

అన్నాడు కంఠం మార్చి ఎడ్వర్టయిజ్ మెంట్ ధోరణిలో.

నవ్వుతూ నవ్వుతూ, "సీరియస్ గా చెప్పండి!" అంది.

"సీరియస్ గా చెప్పాలంటే చాలా చెప్పాలి. అసలు ఈ సీరియస్ అన్న పదం తెలుగు పదం కాదు. అలా అని ఇంగ్లీషు వర్డ్ కాదు. సీరియస్ అనేది గ్రీకు భాషలోంచి వచ్చింది. 1924 బి.సి.లో గ్రీకులోని లక్షోరా అనే పట్టణంలో సీరియమూజర్ అనే అతను ఉండేవాడు. అతను పుట్టడమే పేదరికంలో పుట్టాడు. పెరగడం పేదరికంలో పెరిగాడు. చదవడం పేదరికంతో

వడిచాడు. హోల్ మొత్తం మీద అతను పేదవాడు. అందుకని ఎపుడూ నవ్వేవాడు కాదు. బాధలతో గంభీరంగా ఉండేవాడు. అది చూసి అతన్ని ఎరిగిన వాళ్ళు, నవ్వకుండా గంభీరంగా ఉండేవాళ్ళని వీడెవడో సీరియమాజర్‌లా ఉన్నాడురా అనుకునేవాళ్ళు. 18 బి.సి. వరకూ ఆ వర్డు అలాగే ఉంది. కానయితే అపుడు ఓ కొంచెం కొణంగి అంత పెద్ద పదం పలకడం కష్టంగా అనిపించి దానిని 'సీరియమా' అని షార్ట్ కట్ చేశాడు. అదిగో అప్పట్నుంచీ ఆ పదం సీరియస్ అయిపోయింది... సారీ... మీరు అడిగినది చెప్పనేలేదు. నిజానికి..."

"చాలు మహానుభావా, చాలు!" నవ్వుతూ రెండు చేతులు జోడించింది దివ్య.

"థాంక్యూ! నేను కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లింగ్ సబ్జక్ట్‌లమీద ఇన్‌ఫర్మేటివ్‌గా నవలలు రాయగలనన్నమాట!" అన్నాడు.

"అలా ఇలా కాదు అదరగొట్టేలా రాయగలరు!"

"థాంక్యూ!"

నెలలో దివ్య, ప్రతాప్‌ల పరిచయం మరింత పెరిగింది. ప్రతిరోజూ అతనితో కలిసి సంగీత్ కాంటీన్‌లో ఐస్‌క్రీమ్ తినకపోతే ఏమిటోగా అనిపిస్తోందామెకి!

"ఈ సన్‌డే ప్రోగ్రామ్ ఏమిటి?"

ఏమీలేదన్నట్లు భుజాలెగరేసింది.

"అయితే, నా బర్త్‌డే పార్టీకి రాకూడదూ?"

"రేపు మీ బర్త్‌డేనా?"

"య్యా! ముఖ్యమైనవాళ్ళనే పిలుస్తున్నాను. తప్పకుండా రావాలి!"

"వస్తాను."

"మీరు ఏమీ అనుకోకపోతే... ఓ చిన్న రిక్వెస్ట్..."

"చెప్పండి!"

"రేపు మీరు పంజాబీ డ్రెస్ కాకుండా... శారీ వేసుకోవాలి! ప్లీజ్!"

దివ్య చురుగ్గా తలెత్తి చూసింది. అతని ముఖంలో ఏ భావమూ లేదు. మామూలుగా ఉన్నాడు. దివ్య ఏం మాట్లాడలేదు.

"బర్త్‌డే బాబు కోరిక తీర్చాలి..."

ఆ రోజు సాయంకాలం అలవాటుగా పంజాబీడ్రస్ వేసుకోబోయి అతని మాటలు గుర్తొచ్చి చిన్నగా నవ్వుకుంటూ తనకెంతో ఇష్టమైన పింక్ కలర్ ప్లెయిన్ శారీ, మ్యాచింగ్ బ్లవుజ్ వేసుకుని అతనిల్లు చేరింది దివ్య.

"బ్యూటిఫుల్!" ఆమె వంక కన్నార్పకుండా చూస్తూ అన్నాడు ప్రతాప్

"థాంక్యూ!" చిరుసిగ్గుగా అంది.



# అదీ సంగతి

నేను చాలా అందంగా వుంటాను. అందరూ నన్ను పొందాలనుకునే వాళ్ళే. నా పొందుకు ప్రయత్నించి నేను అందక పోయేసరికి అసూయతో నా గురించి ఏవేవో పుకార్లు ప్రచారం చేస్తుంటారు. దానికి నేనేం చెయ్యను? అంటోంది దివ్యభారతి.

"ఇంకా ఎవరూ రాలేదా?" అడిగింది.

"ముఖ్యమైన వాళ్ళనే పిలిచాను. వాళ్ళు వచ్చేశారు!"

"అంటే?"

"యు ఆర్ ది మోస్ట్ ఇంపార్టెంట్ పర్సన్ ఇన్ మై లైఫ్!"

దివ్యకి ఏం మాట్లాడాలో తోచలేదు.

"హావిట్!"

అంటూ వెనీలా బిగ్‌కప్ ఆమెకి అందిచ్చాడు.

"మీకు?"

"అటు చూడండి...."

రూమ్‌లో ఎటు చూసినా ఖాళీ కప్‌లే. ఇంకా నాలుగైదు పేకట్లు ఐస్‌క్రీమ్ ఉంది.

"ఏమిటిది?"

"నాకు ఐస్‌క్రీమ్ అంటే పిచ్చి ఇష్టం. ప్రొద్దున్నుంచి తింటూనే ఉన్నా... నన్‌థింగ్...." అంటూ ఓ లెటర్ అందిచ్చాడు ప్రతాప్.

"ఏమిటిది?"

"చదవండి!"

చదివింది. అది అతని తండ్రి రాసిన ఉత్తరం. ప్రతాప్ తనకి నచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవడానికి, తనకి ఎలాంటి అభ్యంతరమూ లేదని చెపుతూ రాసిన ఉత్తరం.

దివ్యకి అతని భావం అర్థమయింది.

"ఎవరా అమ్మాయి?" అంది తెలివిగా!

"ఏం చెప్పమంటారండీ! శ్రీదేవి, విజయశాంతి, జయప్రద, మాధురీ, డింపుల్, పూజాబేడీ, భట్, రవీనాటండన్, దివ్యభారతి, మీనా, శోభన, రోజా, దివ్యవాణి, గీత, భానుప్రియ, ఖుష్బూ, మాలాశ్రీ.... ఇలా ఏ సినీ యాక్టర్ పేరు చెప్పినా, వాళ్ళందర్నీ మీ అందమున్నంత అందగత్తె! ఏం అందంలెండి! ఆ శరీరఛాయ, ఆ కళ్ళు, ఆ ముక్కు, ఆ పెదవులు, ఆ బుగ్గలు, ఆ కంఠం, ఆ... ఆ... పరువాలు, ఆ రూపం, ఆ సొగసు, ఆ వయ్యారం... అన్నీ ఒక ఎత్తు, ఆ నడుము ఒక ఎత్తు! పిచ్చ పిచ్చగుంటుంది...."

దివ్య సిగ్గుల మొగ్గ అయింది. అప్రయత్నంగానే నడుము దగ్గర చీరని పైకి లాక్కుంది...

"తెల్పిందన్నమాట!" అన్నాడు చిలిపిగా.

"ఛీ, సిగ్గు లేదూ!" అంది.

"ఆ మాట అంటే... హుర్రే!..."

అంటూ ఆనందంగా ఒక ఐస్‌క్రీమ్ కార్టన్ తీసుకుని గాలిలోకి ఎగరేశాడు. పైకి ఎగిరి సీలింగ్‌కి కొట్టుకుని, ప్యాకింగ్ చిరిగి, ఐస్‌క్రీమ్ కప్స్ అన్నీ వచ్చి వాళ్ళమీద పడసాగాయి.

ఆమె వళ్ళో ఒక కప్, మొహం నిండా ఐస్‌క్రీమ్, చీరంతా ఐస్‌క్రీమ్, పయ్యెదంతా ఐస్‌క్రీమ్.... ఐస్‌క్రీమ్‌తో తయారయిన శిల్పంలా ఉంది దివ్య. ప్రతాప్ కూడా ఐస్‌క్రీమ్‌లో మునిగిపోయాడు.

"క్రీమ్ అంటే నాకెంత ఇష్టమో..." తన మోచేతి మీది ఐస్‌క్రీమ్‌ని నాకుతూ ఆమె వంక ఓరకంట చూశాడు. అదే సమయంలో దివ్య తలెత్తి అతనివంక చూసింది. చూపులు కలుసుకున్నాయి.

"ఇపుడెలా?" కరాబయిన బట్టల వంక చూస్తూ అంది దివ్య.

"నా దగ్గర ఒక ఐడియా ఉంది!"

"ఏమిటది?"

"చెప్తా!" అంటూ ఆమె దగ్గరికి వచ్చాడు ప్రతాప్.

"వద్దు!"

అతని భావం అర్థమయినట్లు దివ్య దూరంగా జరిగింది.

"ప్లీజ్.. దివ్యా!"

అంటూ ఒక్క ఉదుటున ఆమెని కౌగిలించుకున్నాడు.

"ఏమిటది?"

అతని కౌగిలిలోంచి విడిపించుకునే ప్రయత్నం చేసింది. బిగికౌగిలి క్షణక్షణానికీ బిగుసుకుంటోంది. అతని చెయ్యి ఆమె వీపు వెనకగా తిరిగి ఆమెని తనవైపు గుంజుకుంటూంటే, మరో చెయ్యి ఆమె నడుము మీద తారట్లాతోంది. తమకంగా ఆమె బుగ్గల్ని ముద్దాడాడు. ఆ ముద్దుతో ఆమె బుగ్గల మీదున్న ఐస్‌క్రీమ్‌ని తినేశాడు.

అక్కడ పడింది వెనీలా ఐస్‌క్రీమ్! ఆమె మనస్సు అతనిని నెట్టెయ్యమంటోంది. వయస్సు ప్రతిఘటించలేకపోతోంది. అతడు ఆత్రంగా పెదాలని ముంచించాడు. అది స్ట్రాబెర్రీ క్రీమ్! ఆవేశం ఉన్మత్తమవ్వగా కంఠాన్ని పెదాలతో స్పృశించాడు. మేంగో క్రీమ్! వయస్సుకి దాసోహమనడం తప్పించి ఆ సమయంలో మనస్సు మాట వినడం సాధ్యమయ్యే పనికాదు. నెమ్మది నెమ్మదిగా ఆమెలో ప్రతిఘటన తగ్గింది.

అది గమనించిన అతను మరింత విజృంభించాడు. ఆమెలో మరో ఆలోచనరానివ్వకుండా ముద్దులవర్షం కురిపించాడు. ఆ వర్షంలో తడుస్తూ, శరీరంలో జ్వలిస్తున్న నరాల వేడికి ఐస్‌క్రీమ్ కరగసాగింది. ఆమెనలాగే మంచం చేర్చాడు. కళ్ళు అరమోడ్పులవుతూండగా వెనక్కి వాలింది. అతను ఆమెని ఆక్రమించుకుంటూ, పయిటని తప్పించాడు. నడుము అనావృతమైంది. మెత్తగా గులాబీ మొగ్గలాంటి బొడ్డుని ముద్దాడాడు. అక్కడ ఆల్ ఫ్రూట్ ఐస్‌క్రీమ్ ఉంది. దానిని చప్పరించాడు. నడుమంతా ముద్దులతో ముంచెత్తాడు. ఆమె మోహంతో చిన్నగా నడుమెగరేసింది. కొద్దిగా పైకి ఒరిగి బ్లవుజ్ దగ్గరికి వచ్చాడు. అప్పటికే ఆమెలో కోరిక పురులు విప్పి నాట్యమాడుతూ సలపరింతలు రేపుతోంది. ఉద్రేకంగా బ్లవుజ్ హుక్‌లు తప్పించి, బ్రాని స్థానభ్రంశం చేసి, బంగారు కొండల మధ్య మోము దాచుకుంటూ, చేతులతో శిఖరాగ్ర ఆరోహణ చేశాడు. ఏం చేసినా, ఎంతో చెయ్యాలన్న కోర్కె ఊపేస్తూంటే ఆమె మీదకి జరిగాడు. చిన్నగా మూలిగి, దీర్ఘంగా శ్వాసించింది దివ్య. ప్రతాప్ ప్రతాపం హద్దులు దాటింది. చీర ఆమె నుంచి సిగ్గుగా



## పెళ్ళంటే...

పెళ్ళి అనేది ఏ పద్ధతిలో జరిగినా జీన్స్‌పాంటు, షర్టు జతలాంటిదే! మనం ఎదిగేకొద్దీ అది ఇరుకైపోతుంది. దాన్ని మనం వదిలేయక తప్పదు. కొత్తది కొనుక్కోకా తప్పదు. పెళ్ళి కూడా అంతే— ఈ మాటన్నది ఎవరో కాదు పూజాభట్.

వీడ్కోలు చెప్పింది. లోలంగా అనువుగా ముడుచుకుంది.

కోరికకి కస్సెక్కి, పిచ్చెక్కి, వెర్రెక్కి, కిర్రెక్కి,...

మత్తుకే మత్తొచ్చి, ఉద్రేకంకి ఊపొచ్చి...

జరగాల్సింది జరిగింది!

"తొందరపడ్డాము..." అంది అంతా అయ్యాక చిన్నగా ఏడుస్తూనే

"నా మీద నమ్మకం లేదా?" అన్నాడు.

ఎందుకు లేదు అంది. మరింకేం అంటూ మరోసారి రెచ్చాడు.

ఆమె అయిష్టంగానే అయిదారుసార్లు అతనింటికి వెళ్ళింది.

పెళ్ళి చేసుకుంటాంకదా అంటూ అతను ఆమె అందాలని జుర్రుకున్నాడు.

- ఒక హత్య చేసినా, వంద హత్యలు చేసినా ఒకటే శిక్ష!

అలాగే తప్పు ఒకసారి చేసిన తర్వాత, అదే తప్పు మళ్ళీ మళ్ళీ చెయ్యడం తప్పు కాదనుకుంది దివ్య. అంతరాత్మని జోకొట్టి మనస్సుని నిద్రపుచ్చింది.

ఎపుడూ ఐ విల్ మేరీయు అంటాడే తప్పించి, పెళ్ళి ప్రయత్నాలు చెయ్యడేంటా అనిపించి ఓరోజు కొద్దిగా కోపంగా అతనింటికి వెళ్ళేసరికి—

ఇంటికి తాళం వేసి ఉంది. ఇల్లు మారిపోయాడన్నాడు ఇంటాయన!

షాక్ తింది!

ఆ మర్నాడు ఆఫీస్ కెళ్ళేసరికి—

ప్రతాప్ రిజైన్ చేశాడు. ఢిల్లీలో మంచి జాబ్ వచ్చిందిట!"

ఆ న్యూస్ ఆమెకి బాంబులా అనిపించింది!

దివ్య మరోసారి షాక్ అయింది!

ఆ తర్వాత పోస్ట్‌మాన్ మరో బాంబు వేసిపోయాడు!

"దివ్యా!

ఈ రోజుల్లో ప్రేమ ఓ ఆట!

వినోద్ లాంటి మూర్ఖులు ఆటని మధ్యలోనే ఆపేస్తారు!


నాలాంటి వాళ్ళు... విజయం సాధిస్తారు.

కానీ, 'ప్రేమాట'లో ఓడేది ఎపుడూ ఆడదే!

ఎనీహౌ— థాంక్స్‌ఫర్ ఎలవింగ్ మి టు ప్లే 'ప్రేమాట' విత్ యు!

— ప్రతాప్"

అదే దివ్యకి తగిలిన చివరి షాక్!




## నీటి కోసం— భామల అందాలు

గొప్ప గొప్ప నదులున్న మన దేశంలో ఎప్పుడూ మంచి నీటి కరువే, సిగ్గు చేటు! ఒరిస్సాలోని కొండ ప్రాంతల్లోని ప్రజలైతే మంచి నీటికి మరీ కటకట లాడిపోతున్నారు. అందుకోసం ఎంతకైనా దిగజారుతున్నారు. అవును! మంచి నీటి విలువ అలాంటిది. నీటికి మించింది ఏమి లేదు గదా? ఆ కొండ ప్రాంతాల్లోని ఏ దొరబాబైనా ఖరీదు పెట్టి లారీ ద్వారా నీరు తెప్పించుకుంటే ఆ నీటి కోసం తమ అందాల్ని చూపెడుతున్నారట సిగ్గు లేని భామలు. ఎంతకి దిగజారుతుందో ఈ దేశ స్త్రీల పరిస్థితి మరి ప్రభుత్వం ఈ పరిస్థితికి కారణం కాదా మరి.

— మేనకూరు విజయలక్ష్మి.